క్లుప్తంగా

రచయిత్రి అనురాధకు ప్రైజ్ అవార్డు సెర్మనీకి ఆహ్వానం



మోతీనగర్: షార్ట్ స్టోరీ కాంపిటీషన్ విజేతలకు అవార్డు బహూకరించే ప్రైజ్అవార్డు సెర్మనీకి ప్రముఖ రచయిత్రి యలమర్తి అనురాధను లండన్‌కు రావాల్సిందిగా కామన్‌వెల్త్ ఫౌండేషన్ నుంచి ఆహ్వానం అందింది. ఈ కార్యక్రమానికి 2023లో ప్రపంచం మొత్తం నుంచి 6642 కథనాలు నామినేషనలు అందాయని ఫౌండేషన్ పేర్కొంది. ఆసియా, ఐరోపా, కెనడా, ఆఫ్రికా, పసిఫిక్ భూభాగాల నుంచి అందే కథనాల నుంచి విజేతలను ఎంపిక చేసినట్లు నిర్వాహకులు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ విషయమై రచయిత అనురాధ మాట్లాడుతూ.. సాహిత్యం ఎల్లలెరుగదని మరోసారి రుజువైందన్నారు. ఈ కార్యక్రమానికి వర్చువల్‌గా హాజరు కానున్నట్లు తెలిపారు.

సత్తాచాటిన శ్రీచైతన్య విద్యార్థులు

కేపీహెచ్‌బీకాలనీ: జాతీయ స్థాయిలో జరిగిన జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షల్లో శ్రీ చైతన్య కూకట్‌పల్లి జోన్‌కు చెందిన 41 మంది విద్యార్థులను కూకట్‌పల్లి బాలాజీనగర్ శ్రీచైతన్య పాఠశాలలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. వీరిలో 10లోపు జి. అభినవ్ 7వ ర్యాంక్, 100 లోపు నలుగురు జి. అభిరామ్ 14, పి. జ్ఞాన కౌశిక్ 17, సాహిల్ 23, కౌండిన్య 84వ ర్యాంకులు సాధించారు. వీరితో పాటు వాళ్ల తల్లిదండ్రులు శ్రీ చైతన్య విద్యా సంస్థలో ఉన్న వివిధ ప్రోగ్రామ్స్ వారి పిల్లల లక్ష్య సాధనకు ఎలా ఉపయోగపడ్డాయో వివరించారు. ఈ కార్యక్రమంలో ఏజియం శివరామకృష్ణ, ఆర్ఐ పద్మజ, జోనల్ కో ఆర్డినేటర్ మురళీ కృష్ణ, ఏవో శ్రీనివాసరెడ్డి, జోన్‌లోని 14 బ్రాంచీల ప్రిన్సిపల్స్, డీన్స్, ఐపీఎల్, ఐకాన్, సీ- బ్యాచ్ ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన




ఆల్విన్‌కాలనీ: శేరిలింగంపల్లి ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో ప్రధాని నరేంద్ర మోదీ 9 సంవత్సరాల సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమంలో భాగంగా బూత్‌లో శక్తి కేంద్రం ఇన్‌చార్జిలు, బూత్ అధ్యక్షులుతో కలిసి శుక్రవారం ఇంటింటికీ కరపత్రాలను పంచి కేంద్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి రవీందర్‌రావు, డివిజన్ అధ్యక్షుడు భూపాల్‌రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు శ్రీలత, డివిజనల్ జనరల్ సెక్రటరి సంధ్య, సుకన్య, శ్రీలత, రాజిరెడ్డి, రాములు, మురళి, గోవర్ధన్‌చారి, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

వివేకానందనగర్ డివిజన్‌లో...



వివేకానందనగర్ డివిజన్‌లో కేంద్రంలోని బూత్ నెంబర్ 513, 515, 516లో శక్తి కేంద్రం ఇన్‌చార్జి విద్యాకల్పనా, బూత్ అధ్యక్షురాలు మమతతో కలిసి ఇంటింటికీ కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరిని కలిసి కేంద్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరించారు.

ఇంటింటికీ మహాజన్ సంపర్క్ అభియాన్



ఇంటింటికీ బీజేపీ మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం బీజేపీ కూకట్‌పల్లి డివిజన్ ఏవీబీ పురంలో శక్తి కేంద్ర ఇన్‌చార్జి ఎస్‌కే చౌదరి, బూత్ అధ్యక్షుడు ఈశ్వర్, డివిజన్ అధ్యక్షుడు నాగరాజు ఆధ్వర్యంలో కేంద్ర సంక్షేమ పథకాలను ఇంటింటికీ తిరుగుతూ వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అర్పనపల్లి సూర్యారావు, ధర్మారావు, ప్రతాప్‌రెడ్డి, దిలీప్ సాయి, సూర్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళ అదృశ్యం

బాలానగర్: భర్తకు చెప్పకుండా ఓ గృహిణి ఇల్లు వదిలి వెళ్లిన సంఘటన బాలానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది. జగిమోహన్‌సింగ్ తన కుటుంబ సభ్యులతో కలిసి రాంరెడ్డినగర్‌లో నివాసం ఉంటున్నాడు. ఈనెల 22వ తేదీన జగిమోహన్ సింగ్ విధులకు వెళ్లగా అతని భార్య వర్షారాణి (29) భర్తకు చెప్పకుండా పిల్లలు ఇద్దరిని గదిలో బంధించి ఇల్లు వదిలి వెళ్లిపోయింది. ఎంతకీ ఆచూకీ లభించకపోవడంతో భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రోడ్డు దాటడం ఇక ఈజీ..

- త్వరలో ఫుట్ ఓవర్ బ్రిడ్జి ప్రారంభం
- తీరునున్న పాదచారుల ఇబ్బందులు



మూసాపేట చౌరస్తాలో ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ఫుట్ ఓవర్ బ్రిడ్జి

మూసాపేట: మూసాపేట చౌరస్తాలో నిర్మిస్తున్న ఫుట్ ఓవర్ బ్రిడ్జిని త్వరలో ప్రారంభించనున్నారు. స్థానిక ప్రజలు నిరంతరం రోడ్డు దాటేందుకు నిత్యం ఇబ్బందులు పడుతూ ప్రమాదాల భారిన పడుతున్నారు. ఇదే విషయాన్ని ‘సాక్షి’ దినపత్రికలో కథనం ప్రచురించటంతో స్పందించిన కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు 2 కోట్ల 90 లక్షల రూపాయల నిధులతో ఫుట్ ఓవర్ బ్రిడ్జిని గత సంవత్సరం అక్టోబర్‌లో శంకుస్థాపన చేశారు. పనులు వర్షాలకు, చిన్న చిన్న అడ్డంకులను అధిగమించి ప్రారంభానికి సిద్ధమైంది. మరో 20 రోజుల్లో ప్రారంభించనున్నట్లు అధికారులు తెలిపారు.

◆ మూసాపేటలో వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన వలస కార్మికులు ఎక్కువగా నివసిస్తుంటారు. వారు ప్రశాంత్‌నగర్, బాలానగర్, జింకలవాడలోని పలు పరిశ్రమలు, కంపెనీల్లో ఉదయం పనిచేయటానికి వెళ్లి తిరిగి సాయంత్రం సమయంలో ఇళ్లకు చేరకుంటారు.

◆ ఈ సమయంలో రోడ్డు దాటేందుకు మహిళలు, కార్మికులు, విద్యార్థులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కొంతమంది రోడ్డు దాటే క్రమంలో ప్రమాదాల బారిన పడిన సంఘటనలు కూడా అనేకం ఉన్నాయి.

◆ ఫుట్ ఓవర్‌బ్రిడ్జి నిర్మాణం కోసం కొన్ని సంవత్సరాలుగా స్థానికులు ఎదురుచూస్తున్నారు. త్వరలోనే వారి కోరిక నెరవేరనుంది.

◆ బ్రిడ్జి నిర్మాణం దాదాపుగా పూర్తి అయిందని పెండింగ్‌లో ఉన్న చిన్న పనులు కూడా పూర్తి చేసి ప్రారంభించనున్నారు. పెయింటింగ్, లిఫ్ట్ ఏర్పాటు చేయాల్సి ఉంది. ఫుట్‌పాత్ పనులు పెండింగ్‌లో ఉన్నాయి.

త్వరలో అందుబాటులోకి తెస్తాం..

గతేడాది వర్షాల కారణంగా ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణ పనులు కొంత ఆలస్యంగా నడిచాయి. మరో 20 రోజుల్లో ఈ ఫుట్‌ఓవర్ బ్రిడ్జి పనులన్నీ ముగించుకొని ప్రారంభించనున్నాం. స్థానికులకు త్వరలోనే అందుబాటులోకి తీసుకొచ్చి వారి కోరికను నెరవేరుస్తాం.

– ఏఈ పవన్, జీహెచ్ఎంసీ కార్యాలయం

ఎదురు చూస్తున్నాం..



గతంలో కంటే వాహనాల రాకపోకలు ఎక్కువగా ప్రయాణించటంతో ట్రాఫిక్ పెరిగింది. దీంతో మూసాపేటలో పనిచేసుకునే కార్మికులు, ఉద్యోగులు, విద్యార్థులు రోడ్డు దాటాలంటే బెంబేలెత్తాల్సిన పరిస్థితి ఉంది. అనేక సార్లు సిగ్నల్ వ్యవస్థను ఏర్పాటు చేసినా అవి కొంత కాలానికే పాడైపోవటంతో తిరిగి సమస్య జఠిలంగా మారింది. బ్రిడ్జి ఎప్పుడు ప్రారంభిస్తారోనని ఎదురు చూస్తున్నాం.

– రహీం, స్థానికుడు

శ్యామప్రసాద్ ముఖర్జీ గొప్ప జాతీయవాది



శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి నివాళులర్పించిన బీజేపీ నాయకులు

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి బీజేపీ కార్యాలయంలో శుక్రవారం భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్‌ను నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి కూకట్‌పల్లి అసెంబ్లీ ఇన్‌చార్జ్ మాదవరం కాంతారావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశం కోసం పదవులను తృణప్రాయంగా త్యజించిన జాతీయ వాది అని కొనియాడారు. దేశంలో జాతీయ వాద రాజకీయానికి ఆ మహనీయుడి అంకురార్పన ఈరోజు బీజేపీ రూపంలో మహావృక్షంగా విస్తరించటం మనం ప్రత్యక్షంగా చూస్తున్నామని తెలిపారు. ఆర్టికల్ 370ని రద్దు చేసి జమ్మూ కాశ్మీర్‌ను దేశంలో సమైక్య భాగంగా గుర్తించాలంటూ ఉద్యమించిన మహానేత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సూర్యప్రకాశ్‌రావు, సూర్యరావు శ్రీకర్‌రావు, నాగరాజు, వినోద్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

మహంకాళినగర్ చౌరస్తాలో...

ఆల్విన్‌కాలనీ: శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ దేశం కోసం ప్రాణాలను తృణప్రాయంగా సమర్పించారని డివిజన్ అధ్యక్షుడు గాలిపల్లి కమలాకర్‌రెడ్డి అన్నారు. మహంకాళినగర్ చౌరస్తాలో బలిదాన్ దివస్ సందర్భంగా ముఖర్జీ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు నరేందర్



రెడ్డి, కేశవరావు, కృష్ణగౌడ్, రవీందర్‌రెడ్డి, డివిజన్ ప్రధాన కార్యదర్శి రఘు, రాజు, రాఘవేందర్‌రెడ్డి, తిరునగరి శ్రీనివాస్, రమేష్, శ్రీనివాస్‌రెడ్డి, రామచంద్రుడు, రమేష్, నర్సింహ అనిత, వినోద్, అమర్నాథ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

జింకలవాడలో...

మూసాపేట: ఫతేనగర్ డివిజన్ జింకలవాడలో శుక్రవారం బీజేపీ నాయకులు ఎస్. యాదగిరి ఆధ్వర్యంలో శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ప్రధాని మోదీ భారతదేశాన్ని విశ్వగురువుగా తీర్చిదిద్దుతున్నారని పేర్కొన్నారు. యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని సమాజాభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సతీష్ గౌడ్, రమేష్, శేషు, తదితరులు పాల్గొన్నారు.

శేరిలింగంపల్లిని అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా



వివేకానందనగర్‌లో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

అల్విన్‌కాలనీ: వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని వివేకానందనగర్ కాలనీ, ఈనాడు కాలనీ, వివేకానందనగర్ అపార్టుమెంట్స్, మాధవరంకాలనీ, వెంకటేశ్వరనగర్ కాలనీల్లో 2 కోట్ల 91 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శుక్రవారం మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావుతో కలిసి ముఖ్యఅతిథిగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల సహకారంతో శేరిలింగంపల్లిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని తెలిపారు.

◆ అదే విధంగా వివేకానందనగర్ డివిజన్‌లో అభివృద్ధికి బాటలు వేస్తూ సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకోవటం సంతోషంగా ఉందన్నారు. పనుల్లో జాప్యం లేకుండా త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వివేకానందనగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంజీవరెడ్డి, పార్టీ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర్‌రావు, నాయినేని చంద్రకాంత్‌రావు, రాంచందర్, హరినాథ్, ఆంజనేయులు, చంద్రమోహన్ సాగర్, ఎర్ర లక్ష్మయ్య, అల్లం మహేష్, విద్యా సాగర్, శ్రీనివాస్‌రెడ్డి, బాబు, రవి, శివసాగర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజెంటేషన్‌లో భాష కీలకం

● మనూ వీసీ సయ్యద్ ఐనుల్ హసన్

రాయదుర్గం: ప్రజెంటేషన్‌లో భాష కీలకపాత్ర పోషిస్తుందని మనూ వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ సయ్యద్ ఐనుల్ హసన్ పేర్కొన్నారు. గచ్చిబౌలిలోని ఉర్దూ విశ్వవిద్యాలయంలో స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ నిర్వహించిన ఒకరోజు జాతీయ సెమినార్ కమ్ వర్క్‌షాప్ ‘ ది ఆర్ట్ ఆఫ్ ప్రజెంటేషన్’లో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మానవ్యక్తిత్వ వికాసానికి, భాషా ప్రసారాన్ని సమర్థవంతంగా ఉపయోగించడంలో కమ్యూనికేషన్ నైపుణ్యాలు చాలా ముఖ్యమైనవని, విజయవంతమైన ప్రదర్శనకు కీలకమన్నారు.స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ ట్రెనింగ్ డీన్, ఓఎస్‌డీ-2 ప్రొఫెసర్ సిద్దిఖీ మోహ్మద్ మహమూద్ మాట్లాడారు. ఉర్దూ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఇష్తియాక్ అహ్మద్ పాల్గొన్నారు.

శాకంబరిగా ఎదురుగడ్డ మైసమ్మ

రాయదుర్గం: మధురానగర్ ఎదురుగడ్డ మైసమ్మ అమ్మవారు శుక్రవారం శాకంబరిగా దర్శనం ఇచ్చారు. ఆషాఢమాసం ఉత్సవాలలో భాగంగా అమ్మవారికి 11 రకాల కూరగాయలతో ప్రత్యేకంగా అలంకారం చేశారు. ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

వీవజ్ అండ్ క్రాఫ్ట్స్ వస్త్ర ప్రదర్శనకు స్పందన



కృతి వీవజ్ అండ్ క్రాఫ్ట్స్ వస్త్ర ప్రదర్శనలో కొనుగోలు చేస్తున్న వినియోగదారులు

సికింద్రాబాద్: ఆర్యవైశ్య అభ్యుదయ సంఘం హాల్‌లో ఏర్పాటు చేసిన కృతి వీవజ్ అండ్ క్రాఫ్ట్స్ వస్త్ర ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చేనేత ప్రదర్శన నిర్వాహకురాలు శ్రీలత యలమంచిలి మాట్లాడుతూ... వేసవి, వివాహ, ప్రత్యేక సందర్భాల్లో ధరించడానికి అనుగుణంగా దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రత్యేక కలెక్షన్స్, వివిధ రకాల చీరలు, డ్రెస్ మెటీరియల్స్ ఆకర్షణీయమైన డిజైన్లతో పాటు నగరానికి చెందిన ప్రముఖ జ్యువెలరీ షోరూం వసుంధర జువెలర్స్ వారిచే బంగారు, వజ్రాల అభరణాలు, హైదరాబాద్ మేలిమి ముత్యాల నగలు మగువలు దోచే విధంగా ఉన్నాయన్నారు. ఎగ్జిబిషన్ మేనేజర్ సతీష్ కుమార్ మాట్లాడుతూ.. వేసవి కాలంలో ధరించడానికి అనువైన కాటన్ దుస్తులు, వివాహ, ప్రత్యేక సందర్భాలలో ధరించే విధంగా సరికొత్త ఫ్యాషన్ ట్రెండ్స్‌తో పాటు ఉప్పాడ, కళంకారి, మంగళగిరి, వెంకటగిరి, పోచంపల్లి చీరలు, చందేరి సిల్క్, రాజస్థాన్, హ్యాండ్ బ్లాక్ ప్రింట్ చీరలు, భగల్పూర్ సిల్క్ చీరలు, బెంగాల్ కాటన్ చీరలు, కాశ్మీర్, లక్నోచికన్ చీరలు, బనారస్ చీరలు, కాంతావర్కు చీరలు, డిజైనర్ సూట్స్, బ్లౌజులు, జైపూర్ బెడ్ షీట్లు, బ్లాక్ గాజులు వంటివి అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ ప్రదర్శన మరో ఈనెల 25 వరకు మాత్రమే కొనసాగుతుందని తెలిపారు.

అర్హులందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వాలి



హనుమాన్‌నగర్ బస్తీలో నిరసన తెలుపుతున్న ప్రజా సంఘాల నాయకులు

ప్రజా సంఘాల పోరాట వేదిక నాయకుల డిమాండ్

ఆల్విన్‌కాలనీ: పట్టణ పేద ప్రజలందరికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు వెంటనే ఇవ్వాలని ప్రజా సంఘాల నేతలు శుక్రవారం డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక కూకట్‌పల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని హనుమాన్‌నగర్ బస్తీలో ఇంటింటికీ వెళ్లి సర్వే చేశారు. బస్తీలో ఉన్నటువంటి పేద ప్రజలందరికి డబుల్ బెడ్ రూమ్ కోసం దరఖాస్తు చేసుకున్న వారందరికి ఇల్లు ఇవ్వాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రజా సంఘాల జిల్లా నాయకులు ఎం. శంకర్, ఎన్‌పీఆర్‌డీ జిల్లా అధ్యక్షుడు ఏ. రంగారెడ్డి, సీఐటీయూ నాయకులు ధర్మారావు, ఐద్వా నాయకురాలు నరసమ్మ పాల్గొన్నారు.

◆ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు గడిచినా పేదవాడికి సొంత ఇల్లు లేకపోవడం పేద ప్రజల పట్ల పాలకుల చిత్తశుద్ధి ఏమిటో స్పష్టమవుతోందన్నారు. ఈ సమస్యపై 26వ తేదీన కూకట్‌పల్లి మండల కార్యాలయం వద్ద పెత్త ఎత్తున ధర్నాకు దిగుతున్నామని తెలిపారు. ధర్నాలో అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కిరణ్, విజయలక్ష్మీ, భారతమ్మ, మహేశ్వరి, కాశిం, బాలరాజ్, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

దీనబంధు కాలనీ సమస్యలను పరిష్కరిస్తా

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి దీనబంధు కాలనీలో ప్రజా సమస్యల పరిష్కారానికి శుక్రవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాదయాత్ర చేపట్టారు. కాలనీ వాసులు డ్రైనేజీ సమస్య, మంచినీటి సమస్య ఉందని, నూతనంగా సీసీ రోడ్లు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నిధులతో దాదాపుగా దీనబంధు కాలనీలో అన్ని విధాల అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. కొన్ని పనులు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని కూడా త్వరగా పరిష్కరించి ప్రజలకు ఎటువంటి సమస్య లేకుండా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ శివప్రకాష్, వాటర్ వర్క్స్ సూపర్‌వైజర్ సత్యనారాయణ, బస్తీ కమిటీ అధ్యక్షుడు ఎస్‌వీ శెట్టి, మహేష్, వెంకటయ్య, సదానంద ముదిరాజ్, రాజు పుత్కర్, తదితరులు పాల్గొన్నారు.



కాలనీలో పర్యటిస్తున్న కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ



ఘనంగా ప్రభాకర్‌గౌడ్ జన్మదిన వేడుకలు

మూసాపేట: బాలాజీనగర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు సీహెచ్. ప్రభాకర్‌గౌడ్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. డివిజన్ నాయకులు, అభిమానులు, రాకింగ్‌స్టార్ సభ్యులు పలువురు ఆయనతో కేక్ కట్ చేయించారు. గజమాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీఆర్‌యస్ పార్టీలో కష్టపడిన వారికి మంచి ఆదరణ లభిస్తుందన్నారు. ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలను పరిష్కరించి వారి మన్ననలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ సతీష్ అరోరా, మాజీ కార్పొరేటర్ పి.బాబూరావు, నాయకులు హరినాథ్, అశోక్, రమేష్, ఎల్లేష్, భాస్కర్, జానకీరామ్, వెంకటేష్, రాకింగ్ స్టార్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్‌గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, నాయకులు

నియోజకవర్గంలో నీటి సమస్యను పరిష్కరించాం

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



ఫతేనగర్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కేపీహెచ్‌బీకాలనీ: కేపీహెచ్‌బీకాలనీ ప్లాట్ నెంబర్ 13, శిల్ప ఎవెన్యూ విశ్వంభర మెయిన్ గేటు దగ్గర బోర్ కాంపౌండ్ వాల్, ట్రీబోర్డులు ఏర్పాటు పనులకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్, కార్పొరేటర్ మండడి శ్రీనివాసరావుతో కలిసి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పడిన తొమ్మిదేళ్ల కాలంలో కూకట్‌పల్లి నియోజకవర్గంలో మంచినీటి సమస్యను పరిష్కరించామన్నారు. దానితో పాటు రోడ్లు డ్రైనేజీ వ్యవస్థకు శాశ్వత పరిష్కారం చూపామన్నారు. నియోజకవర్గంలో దాదాపు 90శాతం పనులు పూర్తి చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి, పాతూరి గోపి, రాజేష్ రాయ్ తదితరులు పాల్గొన్నారు.

‘అభివృద్ధిలో కూకట్‌పల్లి పరుగులు పెడుతోంది’

బాలానగర్: ఫతేనగర్ డివిజన్‌లో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శుక్రవారం స్థానిక కార్పొరేటర్ సతీష్‌గౌడ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రూ.85లక్షల అంచనా వ్యయంతో సీసీ రోడ్లు, యోగా భవనం, దీన్‌దయాల్‌నగర్ వద్ద స్మార్ట్ వాటర్ డ్రెయిన్ నిర్మాణ పనులను చేపడుతున్నామన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గం అభివృద్ధిలో పరుగులు పెడుతోందని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదలకు అండగా నిలుస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని గ్రామాలు, పట్టణాలు ఎంతో అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కంచి భిక్షపతి, జనరల్ సెక్రటరీ సుదర్శన్‌రెడ్డి, కృష్ణారెడ్డి, భిక్షపతి నేత, వేణు, సురేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ యోగా చేయాలి

మూసాపేట: భరత్‌నగర్ కాలనీలో పార్కులో నూతనంగా నిర్మించిన యోగా భవన్‌ను శుక్రవారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ ప్రారంభించారు. అనంతరం దీన్‌దయాల్ బ్రిడ్జి వద్ద వర్షపు నీటి పైప్‌లైన్ నిర్మాణ పనులకు కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విధిగా యోగా చేయాలన్నారు. అందు కోసమే యోగా భవన్‌ను నిర్మించామని పేర్కొన్నారు. స్థానికులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని నిత్యం యోగా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్, నాయకులు కృష్ణారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, విజయ్‌కుమార్, రవీందర్‌రెడ్డి, సురేష్ నాయుడు, మాణిక్‌రెడ్డి, పవన్, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



భరత్‌నగర్‌కాలనీలో యోగా భవన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ